నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 7: హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ జీ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి, షిఫ్టింగ్ పనుల్లో భాగంగా న్యూశాయంపేట సబ్‌స్టేషన్ నేచర్‌క్యూర్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు టెంపుల్ విల్లాస్ ఏరియా, సోమిడి సబ్ స్టేషన్ పరిధిలో విష్ణుపురి, కాజీపేట, వెంకటాద్రినగర్ 11కేవీ ఫీడర్స్ పరిధిలోని విష్ణుపురి వాటర్ ట్యాంక్, పోలీస్ స్టేషన్, డాక్టర్ వెంకట్‌రెడ్డి ఆస్పత్రి, సోమిడిరోడ్డు, విష్ణుపురి, రెహమత్‌నగర్, జూబ్లీమార్కెట్, వెంకటాద్రినగర్, సోమిడి, కాజీపేట మెయిన్‌రోడ్డు, రైల్వేస్టేషన్ ఏరియా, డీ మార్ట్ ఏరియా, యాదవ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని హనుమాన్‌నగర్, డబ్బాలు ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు.

సీపీని కలిసిన ఎంఐఏ వరంగల్ జిల్లా కమిటీ

సుబేదారి, జనవరి 7: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నూతన కమిటీ ప్రతినిధులు మంగళవారం సీపీ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నకిలీ వైద్యులపై ఐఎంఏ, తెలంగాణ వైద్య మండలి తనిఖీలకు సహకరించాలని కోరారు. డాక్టర్ల నిర్లక్ష్యం లేకున్నా రోగి మృతిచెందితే కొందరు దాడులు చేస్తున్నారని, ఇలాంటి ఘటనలతో వైద్యులు మనోధైర్యం కోల్పోయి, క్రిటికల్ కేసులను హైదరాబాద్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ విషయాలపై ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కె.నాగార్జునరెడ్డి విన్నవించారు. ఉపాధ్యక్షుడు వి.నరేష్‌కుమార్, దిలీప్, అభిలాష్ ఉన్నారు.

కేయూ ఎంబీఏ ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు 22 వరకు

హనుమకొండ చౌరస్తా, జనవరి 7: కాకతీయ విశ్వవిద్యాలయ ఎంబీఏ ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి అసిం ఇక్బాల్ విడుదల చేశారు. అపరాధ రుసుము లేకుండా 22 వరకు, అపరాధ రుసుము రూ.250తో 24 వరకు ఉన్నట్లు తెలిపారు.

పీజీ మూడో సెమిస్టర్ రివైజ్డ్ టైమ్‌టేబుల్

కేయూ పీజీ మూడో సెమిస్టర్ రివైజ్డ్ టైమ్‌టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య విడుదల చేశారు. మొదటి పేపర్ 25న, రెండో పేపర్ 27న, మూడో పేపర్ 29న, నాలుగో పేపర్ 31న, ఐదో పేపర్ ఫిబ్రవరి 3న, ఆరో పేపర్ 5న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఉంటాయని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చని వివరించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జి

వరంగల్ లీగల్, జనవరి 7: వరంగల్ బార్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మంగళవారం కార్యవర్గంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అత్యధిక కేసుల పరిష్కారానికి వరంగల్ న్యాయవాదులు కృషి చేయాలని, కక్షిదారులు, న్యాయ వ్యవస్థకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు తీగల జీవన్, కార్యదర్శి ముదస్సిర్, వరంగల్ లా హౌస్ అధినేత సురేష్, సాంబశివరావు పాల్గొన్నారు.

THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.No. 2912 of 2022 (New).
O.S.No. 669 of 2021 (Old).
Between:
Gaddam Shravan Kumar ...Plaintiff
And
Annamaneni Ramkishan Rao ...Defendant
To
Annamaneni Ramkishan Rao, S/o. Balaraju, Aged 63 years, Occu: Business, R/o. H.No. 3-2-79, Enugulagadda, Hanamkonda City & District.
NOTICE
Whereas the above named plaintiff has filed the above suit for relief of permanent injunction and the summons /notices in the above suit and I.A.s, sent to you were returned "UNSERVED" as you are not residing at the above address. The above suit and I.A.s are posted **on 14-02-2025 at 10.30 A.M.** for your appearance either in person or though a duly authorized advocate before the above court and to file the written statement / counter if any, failing which the matter would be heard and decided ex-parte.
//BY ORDER OF THE COURT//
Sd/- Y.MANOHER RAO, Advocate
H.No. 3-1-85/1, Kakatiya Colony, Hanamkonda.

జాతర ఏర్పాట్లలో లోపాలు ఉండొద్దు

- ఐనవోలు ఆలయాభివృద్ధికి రూ.10కోట్లు కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే.. దాటవేసిన మంత్రి సురేఖ
- విలేకరుల ప్రశ్నకు ఎమ్మెల్యేకు నిధుల కేటాయింపు లేదన్న నాగరాజు
- అధికారులతో సమీక్ష
- హాజరైన కలెక్టర్ ప్రావీణ్య, మేయర్, కమిషనర్

సమీక్షలో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

ఐనవోలు, జనవరి 6: ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిధుల కేటాయింపు నిల్.. ఆదేశాలు ఫుల్ అన్నట్లుగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, టాస్క్‌ఫోర్స్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశం కొనసాగుతుండగా ఎండోమెంట్ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాల్‌లో అందుబాటులోకి వచ్చి జాతర ఏర్పాట్లుపై మాట్లాడారు. పారిశుధ్యం, నీటివసతి, రవాణా, విద్యుత్, క్యూలైన్లపై తదితర అంశాలపై సూచనలు చేశారు. మహిళా భక్తులకు డ్రెస్ చేంజింగ్ రూమ్స్ ఏర్పాటు నిధులు కేటాయింపు విషయంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఎండోమెంట్ శాఖ, పారిశుధ్య కార్మికులకు టీఏ, డీఏలు, ఆర్టీసీ బస్టాండ్ స్థలానికి కిరాయి కేటాయింపు అంశాలపై ఆయా శాఖల అధికారులు, ఎండోమెంట్ శాఖ ఈవోకు చిన్నపాటి వాగ్వాదం జరిగింది. కలెక్టర్, ఎమ్మెల్యే కల్పించుకొని గతంలో ఏవిధంగా జరిగిందో అదే పద్ధతిలో పోవాలని సూచించారు. వీడియోకాల్‌లో మాట్లాడుతున్న మంత్రి సురేఖను ఎమ్మెల్యే నాగరాజు ఆలయాభివృద్ధికి రూ.10కోట్లు కేటాయించాలని కోరారు. దీనిపై మంత్రి దాటవేశారు. జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి జాతర ఏర్పాట్ల కోసం శాఖపరమైన సపోర్ట్ ఉంటుందన్నారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కుడా ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులు, కావాల్సిన అభివృద్ధి పనుల కోసం జాతర తర్వాత ప్రణాళికతో రావాలని సూచించారు. కాగా, జాతర ఏర్పాట్లు కోసం ఎన్ని నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజును విలేకరులు ప్రశ్నించగా ఎమ్మెల్యే నిధుల కేటాయింపు ఏమీ లేదని సమాధానం చెప్పారు. జాతర ఏర్పాట్ల సమన్వయానికి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించాలని తహసీల్దార్ విక్రమ్‌కుమార్ కలెక్టర్ ఆదేశించారు. జాతర పోస్టర్లు, ఆహ్వాన బుక్‌లెట్ ఆవిష్కరించారు. పున్నేల్‌క్రాస్ వద్ద దాతల సహకారంతో రూ.16.99లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన డబుల్ ఆర్చ్ గేటును టాస్క్‌ఫోర్స్ చైర్మన్ మార్నేనితో కలిసి ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, డీఎంహెచ్ఎం అప్పయ్య, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఆర్డీవో రమేశ్‌రాథోడ్ పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌కు వినతి

వినతిపత్రం అందజేస్తున్న అజీజ్‌ఖాన్

హనుమకొండ చౌరస్తా, జనవరి 7: హనుమకొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉద్యోగుల కొరత ఉందని, వెంటనే భర్తీ చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ అప్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న డిగ్రీ లెక్చరర్ల నోటిఫికేషన్ కంటే ముందే టీజీ-సెట్ 2025 నోటిఫికేషన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి చైర్మన్, సెట్ కన్వీనర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆయనను కోరారు. టీజీ సెట్ అర్హత పరీక్ష ఫీజు కూడా తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహమ్మద్ రియాజ్ స్పందిస్తూ సీఎం, విద్యా మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానన్నట్లు పేర్కొన్నారు.

డీస్నీ ల్యాండ్ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

'డీస్నీ ల్యాండ్'లో ముగ్గుల పోటీలు

దామెర, జనవరి 7: మండలంలోని ఓగులాపురం సమీపంలోని డీస్నీ ల్యాండ్ హైస్కూల్‌లో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు పాఠశాల కరస్పాండెంట్ బి.శోభారాణి మంగళవారం ప్రారంభించారు. 200మంది విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను పాటించాలన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు దయ్యాల రాకేశ్‌భాను, దయ్యాల దినేష్‌చందర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా దూరవిద్య పీజీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 7: కేయూ దూరవిద్య పీజీ (సైన్సు కోర్సులు) మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేంద్ర, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి పద్మజ తెలిపారు. రసాయనశాస్త్ర విభాగం, విద్య కళాశాలల్లో పరీక్షలను రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రిన్సిపాల్ సీహెచ్.రణధీర్ రెడ్డి, దూరవిద్య అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకటగోపినాథ్ ఉన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 7: ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రేటర్ వరంగల్ 6వ డివిజన్‌లో మంగళవారం ప్లాస్టిక్ వస్తువులు, కవర్ల నియంత్రణపై అయినవోలు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కిషన్‌పురలోని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవస్థానం (శివాలయ ప్రాంగణం)లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ కవర్లు అరికట్టి, క్లాత్‌బ్యాగులను వినియోగించాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్, స్వచ్ఛభారత్ గౌతమి, పవన్, కిషన్‌పుర డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు అనంత్, శ్రీహరి, డివిజన్ ఆర్పీలు, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ చెన్నం మధు

కేయూలో కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, జనవరి 7: తమను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వర్సిటీ పరిపాలన భవనం ఎదుట ఆందోళనకు దిగారు. అక్కడే బైఠాయించి వర్సిటీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డికి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ధర్నాలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘ కోఆర్డినేషన్ నేతలు బి.సతీష్, శ్రీధర్‌కుమార్ లోధ్, మాదాసి కనకయ్య, జూల సత్య, సాదు రాజేశ్, భిక్షపతి, టి.నాగయ్య, సిద్ధార్థ్, తూర్పాటి వెంకటేశ్, సూర్యనారాయణ, సీహెచ్ నాగేశ్వరరావు, మామిడి లింగయ్య, సదాశివుడు, చంద్రశేఖర్, రఘువర్ధన్‌రెడ్డి, రమేశ్, సతీష్, శ్రీధర్ రావు, చందులాల్, ప్రణీత, ప్రియాంక, సుజాత, రాజేశ్వరి, వందన, భాగ్య, శ్రీదేవి, శ్రీలత, సుచరితపాల్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

మాదకద్రవ్యాలతో తీవ్ర దుష్ప్రభావం

అవగాహన సదస్సులో డీఎస్పీ కే సైదులు

హనుమకొండ, జనవరి 7: మాదకద్రవ్యాల వినియోగంతో శారీరక, మానసిక ప్రవర్తనలో తీవ్ర దుష్ప్రభావం పడుతుందని డీఎస్పీ కే సైదులు తెలిపారు. మంగళవారం పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3 ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వరంగల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సుహాసిని అధ్యక్షతన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి డీఎస్పీ హాజరై మాట్లాడుతూ గంజాయిలో ఉండే టెట్రా హైడ్రోకెనబినాయిడ్ (టీహెచ్సీ) అనే రసాయనం బానిసలుగా మార్చడంతోపాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని తెలిపారు. బానిసలైతే వాటి కోసం ఎంతటి ఆకృత్యాలు, నేరాలు చేసేందుకైనా వెనుకాడరని, వారిని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించి చికిత్స ఇప్పిస్తారని తెలిపారు. మాదకద్రవ్యాలు మనిషికి హాని కలిగిస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సుహాసిని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇన్‌స్పెక్టర్ బీ రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం, ధూమపానం, మద్యపానం ప్రమాదకర వ్యసనాలు అన్నారు. యువత వీటికి దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేశ్‌బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కవిత, రామా రత్న మాల, వి.మమ త, అధ్యాపకులు కే రాజేశ్వరి, రేణుక, లక్ష్మీ కాంతం, సునీత, ప్రశాంతి, ఉదయశ్రీ, పద్మ, జ్యోతిర్మయి, జ్యోతి, శ్రీలత, అరుణ, మధు, సారంగపాణి, మహేశ్, సామ్యూల్, ప్రవీణ్, యుగందర్ పాల్గొన్నారు.

పోస్టర్‌తో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS
I, **BETHI SAMPATH** (old Name), R/O.H.No.2-65, Kondaparthy, Hanamkonda, Warangal, T.S. Have changed My Name & Address as **BETHI SAMPATH REDDY** (New-Name), R/o. H.No. 24-4-268/A/15, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda Dist. T.S. (New Address).
NTW-000

CHANGE OF NAME
I, **POLEPALLY SANTHOSH REDDY S/o NARAYANA REDDY** (New Name) R/o H.No. 9-44/6/1, Malkapur Village, Chilpur Mandal, Jangaon District-506145.TG. I have changed my name from **POLEPELLY SANTOSH REDDY** to **POLEPALLY SANTHOSH REDDY** Both Names are one and Same person.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED TELECALLERS
jobs Apply Now!
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి, చిత్రంలో ఎంపీ కావ్య

హనుమకొండ, జనవరి 7: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో సమస్యలను త్వరగా పరిష్కరించాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ జనగామ ఆర్వోబీ నుంచి కరుణాపురం వరకు అన్ని గ్రామాల్లో డ్రెయినేజీల ద్వారా నీరు బయటకు వెళ్లేలా నిర్మించాలని ఆదేశించారు. వరంగల్ నుంచి జనగామ పట్టణానికి వెళ్లే జంక్షన్‌లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జంక్షన్స్ అభివృద్ధి చేయాలన్నారు. జనగామ, సూర్యాపేట ఆర్వోబీకి ఇరువైపుల అప్రోచ్ రోడ్లు, యూ టర్న్‌లు సరిగా లేవని, వెంటనే సరిచేయాలని ఆదేశించారు. స్టేషన్ ఘనపూర్, నిండిగొండ, చాగల్, చిన్నపెండ్యాలలో సర్వీస్ రోడ్డు చివరి వరకు బారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నపెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.27లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

విద్యార్థులకు సీపీ అభినందనలు

సుబేదారి, జనవరి 7: మత్తు పదార్థులకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన సంగెం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అభినందించారు. మంగళవారం హనుమకొండలోని సీపీ కార్యాయంలో సీపీ అంబర్ కిషోర్‌ఝాను పాఠశాల విద్యార్థులు కలిశారు. మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డ్రాయింగ్ టీచర్‌ను సీపీ అభినందించారు.

ఉప్పల్ జీపీని మండలం చేయాలని తీర్మానం

తీర్మానాన్ని చదివి వినిపిస్తున్న కార్యదర్శి శ్రీనివాస్

కమలాపూర్, జనవరి 7: ఉప్పల్ మేజర్ గ్రామ పంచాయతీని నూతన మండలంగా ప్రకటించాలని గ్రామసభలో గ్రామస్తులు, అధికారులు మంగళవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ మండలం చేసేందుకు అన్ని అర్హతలున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉప్పల్ మేజర్ పంచాయతీగా ఉండేదని, గ్రామంలో రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నాయని తెలిపారు. గ్రామంలో 6వేలకు పైగా ఓటర్లు, 10వేల జనాభా ఉన్న మేజర్ పంచాయతీ అని పేర్కొన్నారు. ఉప్పల్ పరిధిలో పది గ్రామాలను కలుపుకుని మండలంగా ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. రాజకీయ పార్టీలకతీతంగా మండలం ఏర్పాటు చేసే వరకూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రత్యేకాధికారి ప్లవన్ మజుందార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మారపల్లి నవీన్‌కుమార్, ఎర్రబెల్లి దేవేందర్‌రావు, దేవులపల్లి వాణీరావు, ఎర్రబెల్లి సంపత్‌రావు, మారపల్లి మహేశ్‌కుమార్, ముండెడ్డుల నాగరాజు, పోతిరెడ్డి ఓదెలు, దేశని శ్రీనివాస్, కొండ రమేశ్, తోట సురేష్, పుల్ల అద్భుతరావు, తూర్పాటి భాస్కర్, సుందరయ్య, క్రాంతికుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకే అవగాహన

కమలాపూర్, జనవరి 7: జాతీయ రోడ్డు భద్రత మాసంలో పోలీస్ తెలంగాణ సాంస్కృతిక సారథి నిర్వాహకులు మండల కేంద్రంలో మంగళవారం వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై జాగ్రత్తలు వివరించారు. సీఐ హరికృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకే పోలీస్ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

భద్రకాళీ, వడ్డెపల్లి బండ్ పనుల్లో వేగం పెంచాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 7: భద్రకాళీ, వడ్డెపల్లి బండ్ పనుల్లో వేగం పెంచాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షకు మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండ్ పనులు వేగంగా చేయడంతోపాటు వాటిపై ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతు చేయాలన్నారు. బాలసముద్రం, పోతననగర్‌లోని డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులు చేపట్టాలన్నారు. హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందన్నారు. కాజీపేట నుంచి సోముడిమార్గంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. హంటర్ రోడ్డు విష్ణుప్రియ గార్డెన్స్ పరిసరాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందించే ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రమేశ్‌రాథోడ్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ట్రాఫిక్ ఏసీపీ భానుకిరణ్, కుడా ఈఈ భీంరావు, ఇరిగేషన్ ఈఈ సీతారాంనాయక్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహసీల్దార్లు భావ్‌సింగ్, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

హనుమకొండ చౌరస్తా: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ మీట్ పోటీల్లో జిల్లా నుంచి 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు, ట్రిపుల్ జంప్‌లో కాంస్యం సాధించిన ముక్తవరపు సరస్వతిని, ట్రిపుల్‌జంప్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కాకమను సాయిచరణ్‌ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సత్కరించారు. మంగళవారం క్యాంపు ఆఫీస్‌లో అభినందించారు.

ఇన్‌స్పెక్టర్, ప్రైవేట్ బస్‌డ్రైవర్ మధ్య ఘర్షణ

సుబేదారి, జనవరి 7: హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద మంగళవారం రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పార్కింగ్ చేయగా హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు టైర్లలో గాలి తీశారు. దీంతో బస్సు తీయమంటే తీస్తాం కదా.. చెప్పకుండా ఎందుకు గాలి తీశారని బస్సుడ్రైవర్ శివ హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఇరువురికి ఘర్షణ జరిగింది. కొద్ది సేపటికి ట్రాఫిక్ పోలీసుల ఆదేశాలతో డ్రైవర్లు బస్సులు అక్కడి నుంచి తీసుకెళ్లారు.

దరఖాస్తు చ